# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 21 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 358 పేజీలు 08 వెల : 6/-


## దేవాలయాల అభివృద్ధికి రూ.1,290 కోట్లు

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,290 కోట్ల నిధులను కామన్ గుడ్ ఫండ్ నుంచి విడుదల చేయడం జరిగిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జరిగేటువంటి బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్ల నిధులను ప్రత్యేకంగా విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఆదివారం లాల్ దర్వాజా బోనాల ఉత్సవంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాలు అంటే తెలంగాణ సంస్కృతి అని, ఈ సంస్కృతిని అనాదిగా ఆచరిస్తూ వస్తున్న భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బోనాల ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకుంటున్న సంగతి మనకందరికీ తెలిసిందే.

గోల్కొండలో మొదలయ్యే ఈ బోనాలు ఉత్సవాలు సికింద్రాబాద్ నుంచి లాల్ దర్వాజాలో వెలసియున్న సింహవాహిని మహంకాళి అమ్మవారి దగ్గర వరకు జరుగుతున్న ఈ ఉత్సవాలు జరుగుతున్నాయని, అత్యంత ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో నగరంలో ఈ ఉత్సవాలు కొనసాగడం ఆనందదాయకం అన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉద్యోగులు, సిబ్బంది, అత్యంత జాగరూకతతో వ్యవహరిస్తున్నారని, ఈ బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తోందని చెప్పారు. ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న భక్తులకు సిబ్బందికి ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలని క్షేమంగా సుభిక్షంగా చూడాలని, ఈ సమాజాన్ని, భక్తులను, మానవాళిని నీ చల్లని చూపులతో చల్లగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. లాల్ దర్వాజాలో వెలసిన సింహవాహిని మహంకాళి అమ్మవారి చల్లని చూపులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని రాష్ట్ర ప్రజలందరికీ తరపున అమ్మవారిని కోరుకున్నామన్నారు. ఈ ప్రాంతంలోని ఆలయాల అభివృద్ధి కోసం తగిన చర్యలు తీసుకుంటామని గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్న విషయాన్ని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. భవిష్యత్తులో మహంకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## నాటు నాటుకు రూ.కోటి నజరానా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. బోనాల పండగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడు అని ముఖ్యమంత్రి ప్రకటించారు. గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి పీసీసీ అధ్యక్షుడి హెూదాలో రాహుల్ సిప్లిగంజ్ కు పది లక్షల ఆర్థిక సాయం ప్రకటిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్ ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఆమేరకు ఆదివారం పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్ కు నజరానా ప్రకటించారు.

## ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

### పట్టు వస్త్రాలు సమర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం

### భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు

### ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు

### పోలీసుల పటిష్ట బందోబస్తు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మహానగరంలో బోనాల ఉత్సవాలు అట్టహాసంగా జరిగాయి. ఆదివారం నగరవ్యాప్తంగా ఆషాడ మాసపు బోనాలు వైభవోపేతంగా జరిగాయి. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే క్యూ కట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చారు. దాంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారికి మహిళలు.. భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. బోనాలు తీసుకువచ్చే మహిళల కోసం ఆలయ నిర్వాహకులు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. అలాగే నగరంలోని అమ్మవార్ల ఆలయాల్లో ఉదయం నుంచే పోతురాజుల విన్యాసాలు, డప్పుల చప్పులతో భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలతో దేవాలయాలు సందడిగా మారాయి. సాయంత్రం ఫలహార బండ్లను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మహంకాళి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి అమ్మవారిని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలసి సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయన్ను ఆలయ మర్యాదలతో అర్చకులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం దేవాలయ పునరుద్ధరణ పనులకు రూ.1290 కోట్లు కేటాయించిందన్నారు. బోనాలను వైభవోపేతంగా నిర్వహించుకునేందుకు రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. భవిష్యత్తులోనూ జరిగే బోనాల జాతరలను ఇంకా మెరుగైన రీతిలో చేపట్టడం కోసం ఈ ప్రాంత అభివృద్ధితో పాటు సింహవాహిని మహంకాళి దేవాలయ అభివృద్ధికీ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతనెల 26న నగరంలో ప్రారంభమైన బోనాల నుంచి ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి సంఘటనలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖ అధికారులు నిబద్ధత, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా అధికారుల్ని డిప్యూటీ సీఎం అభినందించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఒక విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నెలరోజుల బోనాల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా అనేక కళా ప్రదర్శనలు చేపట్టామనీ, ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డిప్యూటీ సీఎం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

### సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..

మహంకాళి అమ్మవారిని హైకోర్టు జడ్జి ఎస్.నంద దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు, కమిటీ సభ్యులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, శాసనమండలి వైస్ చైర్మెన్ బండా ప్రకాష్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ కవిత,

## 'పునర్విభజన'తో దక్షిణాదికి నష్టం




### అన్యాయం జరగనివ్వబోమని చెప్పే కేంద్ర సర్కార్‌పై మాకు నమ్మకంలేదు

### మేము తెలుగు భాషను ఎవరిపై రుద్దనప్పుడు.. హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం ఎందుకు?: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : జనాభా నియంత్రణ అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో నిర్వహించిన టాక్ జర్నలిజం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల తరపున వారి సమస్యలను పార్లమెంటులో సమర్థంగా వినిపించడానికే రాజ్యాంగంలో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని పొందుపర్చారన్నారు. జనాభా ఆధారంగా పార్లమెంటులో ఆయా రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం ఉండాలన్న లక్ష్యంతో గతంలో ప్రతి పదేళ్లకు జనగణన, ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టేవారన్నారు. అయితే జనాభా విపరీతంగా పెరగడం కారణంగా 1971లో రాజ్యాంగ సవరణ చేసి లోక్‌సభ స్థానాలను 543కు పరిమితం చేసినట్లు చెప్పారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామన్నారని, ఈలోపు దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణను పకడ్బందీగా అమలు చేసిన కారణంగా ఇక్కడి నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశంలేదన్నారు. దీంతో ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య పెరిగి.. అక్కడి వారి ఆధారంగానే కేంద్రప్రభుత్వం ఏర్పడితే.. దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదన్న అనుమానం వ్యక్తంచేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగనివ్వబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పే మాటలను తాము నమ్మడం లేదన్నారు. ఎందుకంటే రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఎమ్మెల్యే స్థానాల పెంపుపై దృష్టి పెట్టలేదని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం జమ్మూకశ్మీర్, అసోం రాష్ట్రాలలో మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచిందని ఆరోపించారు. మందబలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళ్లి ఏమీ చేయలేమని చెప్పారు. తాము ఎవరిపై తెలుగు భాషను రుద్దనప్పుడు వాళ్లు ఎందుకు హిందీని ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కాగా, ప్రకృతి సహకరించకున్నా.. పంటల సాగుకు సిద్ధపడ్డ రైతులు యూరియా దొరక్క ఇబ్బంది పడుతున్నారని, వారి కష్టాలను కాంగ్రెస్ సర్కార్ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు గండ్ర వెంకటరమణారెడ్డి, వాసుదేవరెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఓవైపు కేంద్రమంత్రి సేంద్రియ వ్యవసాయం చేయాలంటున్నారని, మరోవైపు కేంద్రం నుంచి ఎరువులు వస్తేనే తాము పంపిణీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. వ్యవసాయరంగంపై నిర్లక్ష్యం వహించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందే అని వారు విమర్శించారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-07-2025


## మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆషాడ మాసం బోనాల సందర్భంగా మండలంలోని బొక్కలగుట్ట గాంధార మైసమ్మ తల్లికి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు చెల్లించారు. ప్రజలందరూ బాగుండాలని అమ్మవారికి అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు చెల్లించారు.ఈ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు కుమార్,కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, గౌరవ సలహాదారుడు నక్క తిరుపతి,ఉపాధ్యక్షులు లక్కిరెండ్డి అనిధార్ రెడ్డి,నక్క పవన్,బదావత్ కృష్ణ,మాజీ ఉపాధ్యక్షుడు కామెర గణేష్‌లు పాల్గొన్నారు.

# ప్రజల శాంతి, ఐక్యత, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి

**రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

**అమ్మవార్లకు మొక్కలు చెల్లింపు**

**స్వయంగా బోనమెత్తిన మంత్రి వివేక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-



ప్రజల సంక్షేమం,శాంతి,ఐక్యత,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ జనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలోని గాంధారి మైసమ్మ తల్లి ఆలయంలో బోనాల జాతరలో, నస్పూర్ మండలం సిసిసి కార్నర్ లోని శ్రీ ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత దేవాలయంలో ఆషాడ మాస బోనాల జాతర, మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లా డుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదు పాయాలను పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణ భూమి పరంపరగా శక్తి స్వరూ పమైన గ్రామ దేవతల ఆరాధనలో ముందుం టుంద న్నారు. ఇలాంటి జాతరలు ప్రజల మానసిక శాంతికి, సామూహిక ఐక్యతకు వేదికగా నిలుస్తాయని తెలిపారు. సంప్ర దాయాలను గౌరవిస్తూ, ప్రజల నమ్మకానికి విలువ ఇస్తామని, ఇలాంటి వేడుకలతో ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపొందు తుందన్నారు. దేవతామూర్తుల ఆరాధనతో రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా బొక్కల గుట్టలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యల వివరాలను రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరి అభిప్రాయాలను గౌరవిస్తూ, ఆధ్యాత్మిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందన్నారు. బొక్కల గుట్ట గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సమస్యలతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటి వరకు 2 సబ్ స్టేషన్లను ప్రారంభించడం జరిగిందని, మిగతా 3 సబ్ స్టేషన్ల కొరకు స్థలాలను గుర్తించి, ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతు భరోసా పథకం రెండో విడతలో భాగంగా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అర్హులైన నిరుపేదల ందరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంతో చర్యలు తీసుకుంటుందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటు ందని వివరించారు. రేషన్ కార్డుదారులకు జూన్, జులై, ఆగస్టు 3 నెలలకు సంబంధించి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాలతో సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పిస్తూ, ఇందిరమ్మ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ప్రోత్సహిస్తూ, అనేక వ్యాపారాలలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచి, నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు సమన్వయంతో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆయా ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవాల నిర్వహకులు పాల్గొన్నారు.

## నేడు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో సిఈసి ఉర్దూ మీడియానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయడానికి సోమవారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం జరుగు తుందని కళాశాల ప్రత్యేక అధికారి బి సబితా శనివారం ప్రకటనలో తెలిపారు. కళాశాలలో సిఈసి ఉర్దూ మీడియం చదువుకోవాలనే బాలికలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసు కోవాలని సూచించారు. వివరాలకు 8008978234 నందు సంప్రదించాలని సూచించారు.

## మహంకాళీ అమ్మవారికి వైభవోపేతంగా బోనాల సమర్పణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని బురదగూడెం దొరగారి మామిడి తోటలోని త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య ఆలయంలో కొలువైన మహంకాళీ అమ్మవారి ఆషాడ మాసం బోనాల మహోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలో త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బురదగూడెంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు ఆలయం వరకు బోనాలతో,పోతురాజుల వేషధారణలతో,డప్పు చప్పులతో శోభయాత్ర నిర్వహించారు. కామాఖ్య దేవి ఆలయంలో మహంకాళి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించి,మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ,వ్యాధుల నుండి కాపాడటమే కాకుండా సుఖసంతోషాలతో పాడిపంటలు కలిగి ఉండేలా చూడాలని కోరుతూ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## షేక్ మదర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాత బస్టాండ్ 21వ పోలింగ్ బూత్ కు చెందిన షేక్ మదర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా,పట్టణానికి చెందిన బిజెపి నేతలు ఆదివారం మదర్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బిజెపి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ మాతృమూర్తి దుర్గం మంజుల జ్ఞాపకార్థం మదర్ సభ్యులకు దుర్గం అశోక్ 25 కిలోల బియ్యాన్ని అందజేసి,మదర్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్,పట్టణ ఉపాధ్యక్షులు పోతునూరి రాజేందర్, గొల్లపల్లి ఓదెలు,తుపాకుల శ్రీనివాస్,ఓం ప్రకాష్ లు పాల్గొన్నారు.

## లింగాలని కలిసిన టిఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మధిర క్యాంప్ ఆఫీసులో మధిర నియోజకవర్గ భీఆర్ఎస్ ఇంచార్జ్ లింగాల కమల్ రాజుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోపూరీ నవీన్ ,మీరా సాహెబ్, పరస గాని ఏడుకొండలు, అయ్యోరి సాయి,ఏంట్రాతి నరేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాసుల స్వీకరణ

**జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రభుత్వం 2025-2026 సంవత్సరానికి గాను విదేశీ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖచే నిర్వహించబడుచున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము ద్వారా షెడ్యుల్డ్ కులాలకు చెందినా విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. యుయస్ఏ, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా, న్యూజిలాండ్ తదితర దేశాలలోని విశ్వ విద్యాలయాలల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కావున చదువుకోవలసిన విద్యార్థులు జూలై 19 నుండి ఆగష్టు 31 వరకు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఆసక్తి గల ఎస్సీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోగాలరని కోరారు. పథకానికి దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులు జిల్లాకు చెందిన ఎస్సీ కులానికి చెందినవారై ఉండాలని, సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయలకు మించకుండ ఉండాలని, పిజి చదవడానికి గ్రాడ్యుయేషన్ లో 60 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని సూచించారు. టిఓఈఎఫ్ఎల్,ఐఈఎల్టిఎస్,జిఆర్ఈ,జిఎంఏటి లో ఎక్కువ శాతం అర్హత కలిగి ఉండాలని,పాస్ పోర్ట్,విసా కలిగి ఉండాలని, విదేశీ విశ్వ విద్యాలయంలో అడ్మిషన్ పొంది తెలిపారు.ఒక కుటుంబం నుండి ఒక్కరు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు.

# కార్మికుల భద్రతలో వర్క్ మెన్ ఇన్‌స్పెక్టర్ పాత్ర కీలకం

**ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




పని ప్రదేశాలలో ప్రమాదల నివారణకు, కార్మికులకు భద్రత కల్పించడంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ల పాత్ర కీలకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ అధ్యక్షతన ఏరియా వర్క్ ఇన్స్పెక్టర్ల సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ, జూలై 25న డిజిఎంఎస్ ఆధ్వర్యంలో సేఫ్టీ ట్రైపార్టైడ్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు సేఫ్టీ పర్సన్ గా వాహిలేషన్స్ ను అబ్జర్వ్ చేసి, డిజిఎంఎస్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. అదేవిధంగా మిగతా అంశాలను సైతం క్షుణ్ణంగా పరిశీలించి, సేఫ్టీ పర్సన్ గా కార్మికులకు, యాజమాన్యానికి సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం కేకే 5 గనికి చెందిన మెకానికల్ ఫోర్ మెన్, సిఐటియు నాయకుడు కోరే సిద్ధాంత యూనియన్ లో చేరగా, ఆయనకు యూనియన్ కండువా కప్పి, సాధారణ యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, మైనింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

**సమస్యలు పరిష్కరించలేకనే కమిటీల పేరుతో కాలయాపన**

**ఎస్సిఈయు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి ఎన్నికల సమయంలో విడుదల చేసిన మ్యానిఫెస్టోను గుర్తుకు తెచ్చుకొని, దానిని అమలు చేసి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల యూనియన్ కార్యాలయంలో బ్రాంచ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటియుసి స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యంతో సొంతింటి కల, మారు పేర్లు, అలవెన్స్లై ఐటి మాఫీ, క్యాడర్ స్కీం ల కొరకు కమిటీలకు ఒప్పుకున్నారని, హామీలను అమలు చేయక, కార్మికులను మభ్యపెడుతున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే, కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రతిపక్ష కార్మిక సంఘాలను విమర్శించడం వారికే చెల్లిందని ఎద్దేవా చేశారు. బాటా బూట్లు సంగతి ఏమైందో కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి నాణ్యమైన రక్షణ పరికరాలు కావాలంటూ కావాలంటూ యాజమాన్యాన్ని అడగటమే,తప్ప వాటిని తెప్పించడం లేదని ఆరోపించారు.మైన్స్,సేఫ్టీ కమిటీల సమావేశంలోనైనా గుర్తింపు సంఘం నాయకులు గనిలోకి దిగి పర్యవేక్షించాలని, యాజమాన్యంతో మాట్లాడిన విషయాలు నోటీసు బోర్డు ద్వారా కార్మికులకు తెలియజేయాలన్నారు. కార్మికులను షిఫ్ట్ చేంజ్ చేసే విధానాల వల్ల పని ఒత్తిడికి గురై, సరిగా విధులకు హాజరు కావడం లేదని, కౌన్సెలింగ్ పెడితే హాజరు కాని పరిస్థితి వస్తునందున యాజమాన్యం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారి సమస్యలు తెలుసుకుని, విధులకు హాజరై, నాణ్యమైన ఉత్పత్తికి దోహదపడేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు జె వెంకటేష్, బ్రాంచ్ సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, నాయకులు నాగవెల్లి శ్రీధర్, ఏ రాజ్ కుమార్, లింగాల రమేష్, బద్రి ఆదర్శ్, చైతన్య రెడ్డి, మహమ్మద్ తాజ్ లు పాల్గొన్నారు.

## గాంధారి మైసమ్మ తల్లిని దర్శించుకున్న బీజేపీ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా మండలంలోని బొక్కలగుట్ట గాంధార మైసమ్మ తల్లిని ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్,చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తోపాటు బీజేపీ నేతలు దర్శించుకొని, మొక్కలు చెల్లించారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో,అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకుంటూ అమ్మవారికి మొక్కలు చెల్లించి,ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్, మండల ఇంచార్జ్ దేవరనేని సంజీవరావు, సీనియర్ నాయకుడు డివి దీక్షి తులు, రామ కృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు ధనా సింగ్, కోటపల్లి మాజీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, కోటేశ్వరరావు పల్లె సాయి, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-07-2025


# మహిళలకు ఆర్థిక అండగా నిలుస్తున్న తెలంగాణ సర్కార్

**చిన్నమండవ ఇసుక ర్యాంపులు అక్రమ ఇసుక రావణకు అడ్డుకట్ట వేసిన మహిళా సంఘాలు.**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




మహిళలు ఆర్థికంగా, సామాజికంగ బలోపేతం చేసేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సేర్ప్) వివిధ పథకాలను అమలు చేస్తుంది స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జీలు) లో సభ్యులైన వారికి చేయూతనిస్తుంది. చాలా సంఘాలు మహిళలు ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారు ఇటీవలే సర్కార్ స్వయం సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేసింది. వివిధ కారణాలతో మృతి చెందిన సంఘాల్లోని సభ్యులకు లోను బీమా, ప్రమాద బీమా, మంజూరు చేస్తుంది..మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఉందిరా మహిళ శక్తి పథకలను ప్రవేశపెట్టింది ప్రభుత్వం అన్ని పథకాల మహిళల పేరు మీదనే అమలు చేస్తూ , మహిళలకు లక్షల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తూనది మహిళల ఆర్థిక అభివృద్ధికి స్త్రీ టీ సెంటర్లు, (షి)జిరాక్స్ సెంటర్లో , ఆర్టిసి అద్దె బస్సులు వివిధ రకాల లను మహిళ సంఘాలకు అందజేస్తున్నారు. అలాగే చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో ఇసుక ర్యాంపుల్లోని మహిళా సంఘాలకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఆదాయం కాపాడుతూ ఇసుక అక్రమ రవాణా కి అడ్డుకట్ట వేశారు ... గతంలో ఇసుక అక్రమ రవాణా అనేది భారీగా జరిగేది. తెలంగాణ సర్కార్ మహిళ సంఘాలకు (ఎస్ హెచ్ జీలు ) ఇసుక ర్యాంపులను ఇవ్వడం ద్వారా అక్రమ రవాణా అనేది కనుమరుగు అయ్యింది.. ప్రతిరోజు ఇసుక రాంపుల దగ్గర మహిళా సంఘాలు (ఎస్ హెచ్ జీలు) ఉంటూ ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడుతున్నారు.గత కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ పర్యటనకు వచ్చినప్పుడు మహిళ సంఘాలకి ఇసుక ర్యాంపులను ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోనే చిన్నమండవ గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ అన్నారు, సింధు గ్రామ సమాఖ్య (ఎస్ హెచ్ జీలు) సభ్యులును కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా ఏపిఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇసుక రీచ్ లను కేటాయించడంతో ఆదాయం సమకూరుతుంది. సంఘాలు బలాపేతం అవుతాయి...మహిళల సంఘాలను ప్రతి పథకంలోనూ ప్రభుత్వం అవకాశం ఇస్తూ బలోపేతం చేస్తుందని, మండలంలో స్త్రీ టీ సెంటర్లు, జిరాక్స్ సెంటర్స్ మంజూరు చేశామని అన్నారు..సీసీ నరేందర్ రెడ్డి మాట్లాడుతు ఇసుక ర్యాంపుల దగ్గర మహిళకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని , రెవెన్యూ , పోలీసు సహకారంతో ముందుకు వెళ్తున్నామని అలాగే మహిళా శక్తి ద్వారా గ్రామంలో సెంటర్ ఏర్పాటు చేయటం మరియు మహిళలు ఉత్పత్తులును మహిళ మార్టు ద్వార విక్రయించడం జరుగుతుందని అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలో సిపిఐ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ఇటీవల మునేటిలో పడి చనిపోయిన నాగ గోపి,నందకిషోర్ కుటుంబాన్ని పరామర్శించి 10,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, అలాగే దారెల్లి ఆనందరావు అనారోగ్యంతో మృతిచెందితే ఆ కుటుంబానికి 5000 రూపాయలును ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ అధ్యక్షులు తుపాకుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గుండ్ల నాగరాజు, గద్దల కిషోర్, మాజీ ఎంపీటీసీ తుపాకుల సైదులు, మహిళ నాయకురాలు గుండ్ల బేబీ రాణి, స్వామి దాసు, డోకుపర్తి నాగభూషి, పట్ట సుధాకర్, బండి కిటయ్య, దారెల్లి బాలస్వామి పాల్గొన్నారు.

## ఆశీర్వచనాలు అందుకున్న చిన్నారి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన పొన్నం రామారావు కుమార్తె ఓణీల ఫంక్షన్ సందర్భంగా పలువురు పెద్దలు ఆశీర్వచనాలు అందజేసినారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య , ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య,తోటకూరి వెంకట నరసయ్య, ఎల్లంపల్లి సతీష్,అంబటి లచ్చయ్య, ఆలస్యం శ్రీనివాసరావు,ఎల్లంపల్లి చిన్న అప్పారావు, సామినేని బాబురావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు,కోలేటి పెద్ద బ్రహ్మం , జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, సామినేని అప్పారావు, బాస జానకి రామయ్య,కోలేటి నాగేశ్వరరావు,కన్నీటి శ్రీనివాసరావు, చావా జస్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 23న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలరాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ నగరంలో వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని ధర్నా చౌక్ నుంచి గాంధీ చౌక్ మీదుగా ధర్నా చౌక్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, డిఇఓ పోస్టులను భర్తీ చేయాలన్నారు. విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అమలు చేయాలన్నారు. గురుకులాలకు, ఎస్ఎంఎస్ హాస్టల్లకి సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. విద్యారంగ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సందర్భంగా ఈ నెల 23న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల బందుకు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయన్నారు.ఈ బందుకు మేధావులు, యాజమాన్యాలు,విద్యార్థులు,ప్రజానీకం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, ఏఐపిఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్, ఏఐఎఫ్డిఎస్ జాతీయ కన్వీనర్ మైత్రి రాజశేఖర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు అనుముల సతీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దినేష్, నగర అధ్యక్షుడు ఆజాద్,అబి, గణేష్, పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు అశుర్, జిల్లా నాయకులు వినోద్, సృజన్, మనోజ్,గబ్బర్ సింగ్,రమేష్, ఏఐపీఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాకూర్, గణేష్ సింగ్,యశ్వంత్, సూర్య పాల్,నీరజ్,మధు,సాయి,వినోద్ పాల్గొన్నారు.

## చిన్నారికి పలువురు ఆశీర్వచనాలు




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన తోటకూరి లచ్చయ్య, స్వరూప రాణి మనవడి పుట్టినరోజులు వేడుకలకు పలువురు హాజరై చిన్నారికి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య,తోటకూరి వెంకట నరసయ్య,తోటకూరి శ్రీనివాసరావు,కొమ్మినేని వెంకటేశ్వరరావు, తోటకూరి నరేష్ చౌదరి,అంబటి సత్యనారాయణ,నెల్లూరు రమేష్,అంబటి లచ్చయ్య,తోటకూరి నాగేశ్వరరావు,తోటకూరి సత్యనారాయణ,తాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మికీ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు హెచ్. వరలక్ష్మి డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అవార్డును అనుకున్నారు. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, శ్రీ ఆర్యాని సకల కళా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి - 2025 భారత విభూషణ్ అవార్డుల ప్రధాన ఉత్సవం తల్లి నీకు వందనం ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో ఫిలిం భవన్ లో జరిగింది. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి జాతీయ స్థాయి భారత విభూషణ్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ రంగంలో రాణిస్తున్న డొంకేశ్వర్ మండలంలోని ఎంపీపీఎస్ తొండాకూర్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. వరలక్ష్మి డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా డాక్టర్ దూడపాక శ్రీధర్, కవి, గేయ రచయిత, చిత్రకారుడు ముఖ్య అతిథిగా డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, విమర్శకులు శతాధిక పుస్తక ప్రచురణ కర్త, విశిష్ట అతిథులుగా డాక్టర్ గీతారెడ్డి, ప్రముఖ చర్మ వైద్య నిపు ణులు ప్రొఫెసర్ ప్రతిమ మెడికల్ కళాశాల, పొర్ల వేణుగోపాల్ రావు, ప్రముఖ కవి సమీక్షకులు, కుంచాల లావణ్య ప్రముఖ స్త్రీ అలంకరణ నిపుణులు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

## నేడే మండలంలో పర్యటించనున్న ఉప ముఖ్యమంత్రి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సోమవారం అనగా 21-07-2025 నతెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉదయం 11 గంటలకు గాంధీనగర్ గ్రామంలో నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన పంచాయతీ ఆఫీస్ ను ప్రారంభించనున్నారు. అనంతరం దళిత బంధు సెకండ్ విడత ప్రొసీడింగ్స్ లెటర్స్ అందుకున్న లబ్ధిదారులకి ఉదయం చింతకాని మండల కేంద్రంలోని రైతు వేదిక నందు 12:00 గంటలకు లబ్ధిదారులకు యూనిట్లు పంపిణీ అందజేయనున్నారు.

## బహిరంగ ప్రదేశాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**నందిపేట్ బ్యాక్‌వాటర్స్‌లో పరిశుభ్రత అవగాహన కార్యక్రమం**

**నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ కార్యదర్శి క్యాతం సంతోష్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ కార్యదర్శి క్యాతం సంతోష్ కుమార్, సమన్వయకర్త హీతెన్ భిమానీ,నవ్య భారతీ గ్లోబల్ స్కూల్,సంయుక్తంగా నందిపేట్ బ్యాక్‌వాటర్స్ పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత వారం విద్యార్థులకు నిర్వహించిన ఫాస్ట్‌ట్రాక్ అవగాహన శిక్షణ కార్యక్రమానికి ఇది కొనసాగింపుగా కొనసాగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధానంగా ప్రకృతి ప్రదేశాల పరిరక్షణ, ప్రజా ప్రదేశాలలో శుభ్రతపై సామాజిక అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి సందర్శక వాహనానికి ట్రాష్ బ్యాగులు (కంచెలు) అందజేయడం జరిగిందని, ఇలా చేయడం ద్వారా పర్యాటకులలో బాధ్యతాయుతమైన ధోరణి పెంపొందించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే సందేశాన్ని ప్రచారం చేశామన్నారు.బహిరంగ ప్రదేశాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువతలో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత కల్పించవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్నారెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ కార్యదర్శి సంతోష్ కుమార్,నిజామాబాద్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వైల్డ్‌లైఫ్ సొసైటీ ప్రతినిధి, ఈ కార్యక్రమ సమన్వయకర్త హీతెన్ భిమానీ,నవ్య భారతీ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆంతోనీ, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా శ్యాంసుందర్ అగర్వాల్, గోవింద్ జవహర్**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. 2025 - 26 సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్యాంసుందర్ అగర్వాల్, గోవింద్ జవహర్ తోపాటు కోశాధికారిగా జుగల్ జాజు ఎన్నికయ్యారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మార్వాడి గల్లీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్యాంసుందర్ అగర్వాల్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ హిందీ మహావిద్యాలయ హరిచరణ్ విద్యాసంస్థలో ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ ను అభ్యసించారు. అదేవిధంగా గత 35 సంవత్సరాలుగా ఆయన సమాజ సేవలో ప్రత్యక్షంగా పరోక్షంగాను సేవలందించారు. అంతేకాకుండా విద్యాసంస్థలకు తనదైన సహాయ సహకారాలను అందించారు. దీంతోపాటు నిజామాబాద్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ కు అధ్యక్షునిగా, రాజస్థానీ శిక్ష సమితి సంస్థకు చైర్మన్గా ఆయన విశేష సేవలను అందించారు. దీంతో సమాజ సేవ కార్యక్రమాలలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. గత 15 సంవత్సరాలుగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ లో విశిష్ట సేవలను అందిస్తూ గతంలో కోశాధికారిగాను, డైరెక్టర్ గాను తన వంతు సహకారాన్ని అందించారు. అదేవిధంగా కార్యదర్శిగా ఎన్నికైన గోవింద్ జవహర్ సైతం నగరంలోని మార్వాడి సమాజానికి చెందిన యువ సామాజికవేత్తగా ఆయనకు పేరు ఉంది. ప్రస్తుతం ఆయన ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్ గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా మార్వాడి యువ మంచ్ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గోవింద్ జవహర్ ప్రత్యేక గుర్తింపును పొందాడు. గత మూడు సంవత్సరాల క్రితం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ లో సభ్యునిగా చేరి డైరెక్టర్గా విస్తృత సేవలను అందించారు. ఈ సందర్భంగా న్యాల్కల్ రోడ్డు లోని నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ హాల్లో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మకు ఆశాడ బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో మాక్లూర్ కేంద్రం గౌడ కులస్తులు, ఆశాడమాసం పూరస్కరించుకొని ఇంటికో బోనం చొప్పున రేణుక ఎల్లమ్మకు బోనాలు తిశారు. గ్రామనుండి గ్రామాపురిమే రలో యున్న రేణికమాత ఎల్లమ్మ అలాయానికి కాలినడకన భక్తి శ్రద్ధలతో బోనమెత్తి చేరుకున్నారు. అమ్మవారికి గౌడకులస్తుల ఆడబిడ్డలు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. మాక్లూర్ గౌడ సంఘం అధ్యక్షులు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. ఉదయం నుండి కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోకల అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ కూడలి నుండి డీజే ఎల్లమ్మ పాటలతో అందరు కలిసి రేణుక దేవాలయానికి చేరుకొని పిల్లాపాపలు చల్లగాయుండి ఎలాంటి వ్యాధులు దరి చేరకుండ యుండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు భాగాపండాలని యాటలను బలిచ్చి మొక్కులు తీరకున్నారు. కార్యక్రమంలో గౌడకులస్తులుసంఘం పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (18-07-2025)maadkm_times of varha main (13-2).qxd 7/21/2025 8:28 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "నిజామాబాద్ సీఎస్ఐ పాస్టరేట్ ఎన్నికలు వాయిదా"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా మెదక్ అధ్యక్ష మండల పరిధిలోని స్థానిక నిజామాబాద్ "సెంటనరీ చర్చి" లో నిర్వహించాల్సిన పాస్టరేట్ ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్, స్థానిక చర్చ్ ఫాదర్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ వెల్లడించారు. మెదక్ అధ్యక్ష మండల నియమావళిని అనుసరిస్తూ మూడు సంవత్సరాల పదవీ కాలానికి గాను ఈ ఎన్నికల షెడ్యూల్ ను ఈనెల 13న ప్రకటించారు. అదేవిధం గా ఎన్నికల షెడ్యూల్ సైతం విడుదల చేశారు. ఈనెల 14 నుంచి 16 వరకు నామినేషన్ల ప్రక్రియతో పాటు చివరి రోజైన 16న సాయంత్రం విత్డ్రాల్ ప్రక్రియ జరిగింది. ఇందులో మొత్తం 41 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా చివరి రోజు ఒక అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని విరమించుకున్నారు. దీంతో 40 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా ఒక్కో ప్యానల్ కు 18 మంది అభ్యర్థులతో కూడిన గ్రీన్ పానెల్, ఎల్లో ప్యానల్ తో పాటు నలుగురు అభ్యర్థులతో కలిపి బ్లూ ప్యానెల్ గా ఏర్పాటు చేసుకున్నారు. ఈనెల 27న ఆదివారం రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహించే పోలింగ్ లో తమకు ఓటు వేయాలని ఇప్పటికే అభ్యర్థులు తమ తమ ప్రచారాలలో నిమగ్నమయ్యారు. దీంతో ఎన్నికల ప్రచారం ప్రక్రియ కువెత్తున ఊపందుకుంది. తమ తమ బలాబలాలను తేల్చుకునే సమయం ఆసన్నమైందని ధీమాలో ఉన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 20న ఎన్నికలకు సంబంధించిన రెండవ ప్రకటన చేయాల్సి ఉండగా.. అంతకు ముందు రోజు మెదక్ అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డాక్టర్ కె. రూబెన్ మార్క్ ఈ ఎన్నికలను వాయిదా వేయాల్సిందిగా లేఖ ద్వారా స్థానిక ప్రెస్బిటర్ ఇంచార్జ్ కు ఆదేశాలు ఇచ్చారు. ఆదివారం చర్చ్ ఆరాధన అనంతరం ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అభ్యర్థుల్లో ఆందోళన చెలరేగింది. అంతేకాకుండా సందేహాలు, అభ్యంతరాలు చోటుచేసుకున్నాయి. అభ్యర్థులం తా కలిసి రిటర్నింగ్ ఆఫీసర్ అయిన రెవరెండ్ జార్జ్ ను సంప్రదించారు. ఎన్నికలు వాయిదా వేయడానికి గల కారణాలు తెలపాలని ప్రశ్నల వర్షం కురిపించారు. తనకేమీ తెలియదు, అధిష్టానం నుంచి పీఠాధిపతి అందజేసిన లేఖ ఆధారంగానే నడుచుకోవాల్సింటుందని ఆయన స్పష్టం చేశారు. తదుపరి సమావేశం అనంతరం అభ్యర్థులు సంప్రదించగా మంగళవారం రోజు పీఠాధిపతి వద్దకు వెళ్లి వాయిదాకు గల కారణాలు తెలుసుకుందామని నిర్ణయించారు. మొత్తానికి ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించినప్పటికీ వారం రోజులు ఎన్నికలు జరగాల్సి ఉండగా ఆకస్మాత్తుగా వాయిదా వేయడంతో సంఘమంతా ఆశ్చర్యపోయింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం వాయిదా వేసిన చరిత్ర చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియాలో ఎక్కడా జరగలేదని అందరూ నిలదీశారు. ఏది ఏమైనప్పటికీ ఈ ఎన్నికల వాయిదా వెనుక ఏదో గోప్యం దాగి ఉందని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మంగళవారం పీఠాధిపతిని కలిసిన తర్వాత ఎన్నికలు నిర్వహణ వివరాలు తేలనున్నాయి.

## ఎడపల్లి మండలంలో వనభోజనాల సందడి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వర్షాకాలం ప్రారంభంతో ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో వనభోజనాల సందడి నెలకొంది. ఆదివారం బాపునగర్, ఏఆర్పీక్యాంప్ గ్రామాలతో పాటు ఇతర గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా గ్రామ శివార్లలోని గుట్ట ప్రాంతాలకు తరలివెళ్లి సమిష్టి భోజనాలు చేశారు. వర్షాకాలం రాగానే పస్కారాజులకు నైవేద్యాలు సమర్పించి, వనాలలో భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ, గ్రామ పొలిమేరల్లోని పచ్చిక బయళ్ల మధ్య గడిపేందుకు ప్రజలు పెద్ద ఎత్తున వనభోజనాలకు వెళ్లారు. ఉదయం నుంచే వనభోజనాలకు వెళ్లే ప్రజలతో గ్రామాల శివార్లు కొత్త కళను సంతరించు కున్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ ప్రజలు చాలా సంతోషంగా గడిపారు.

## ఎమ్మెస్సీఫారం గ్రామంలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు..



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

ఎడపల్లి మండలం ఎమ్మెస్సీఫారం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత నియమనిష్టలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామస్తులు డప్పువాయిద్యాలతో పోచమ్మ గుడి వద్దకు వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ...గ్రామ ప్రజలు తమ గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామంలో గ్రామస్తులు ఆయు రారోగ్యాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ ప్రతి ఏటా తమ గ్రామంలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యాస. నాగరాజు, క్యాషియర్ గంగాధర్, సభ్యులు ఆనంద్,యాస. మల్లేష్ ,గడ్డం బాబు, శివప్పా,గౌతమ్, స్వామి, కిరణ్. మందరాజు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రస్తున్న వ్యక్తి పట్టివేత.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న కార్తీక్ అనే వ్యక్తిని అరెస్టు చేసి నట్లు పట్టణ పోలీసులు తెలిపారు. పట్టణంలోని ఎఫ్ఆర్ సి దాబా ఆచన్ పల్లి ప్రధాన రహదారి వద్ద గంజాయి అమ్ముతున్నాడనే సమాచారం మేరకు కార్తిక్ ను అదుపు లోకి తీసుకున్నట్లు సిఐ వెంకట నారాయణ తెలిపారు. అతని వద్ద నుంచి 19గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టణంలోని రెంజల్ బేస్ కు చెందిన ఖలీమ్ బేగ్ నుంచి గంజాయి కొనుగోలు చేసి విక్రస్తున్నట్లు కార్తిక్ పోలీసులకు తెలిపినట్లు తెలుస్తుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు సిఐ తెలిపోయారు

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన న్యాయవాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నూనెపల్లి హరినాథ్ హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా ఆయనను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన న్యాయవాద వృత్తి విషయాలను మాట్లాడుతూ యువ న్యాయవాదులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికత నైపుణ్యాలతో వృత్తిలో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ తో పాటు ఉమ్మడి జిల్లా న్యాయవాదులు సంతోష్ శర్మ, భార్గవ్ భూపాల్, గంగరాజు, విఠల్ రావు, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాక్లూర్ కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది నుండి విడుదలలైన చెక్కులను, ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అదేనుసారం, నిజామాబాద్ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు అందించారు. బాధితులు కొన్నిరోజులు ఆస్పిటల్ లో యుండి చికిత్స తీసుకొన్నారు. వారు వినయ్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి. సహాయనిదికి అప్లైచేసుకోగ వారి సహాయంతో బేగరి సంజనకు 17,000 రూపాయలు.కొత్తపల్లి ఉమాదేవికి 12,000 రూ, అన్నబోయిని రూపకు 16,000 రూ, సిద్రపాతీయ కు 14,000 రూ, పట్నం పెద్దసాయన్నకు 21,000 రూ.ల చెక్కులను నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వేంకటేశ్వర్ రావు అందించారు.వెరీ వెంట మాజి సర్పంచ్ రాజేందర్, హాలీమ్, స్వామి, అనీల్,ఆరిఫ్, నరేందర్ ఉన్నారు చెక్కులు అందుకున్న బాధితుల ముఖ్యమంత్రికి, వినయ్ రెడ్డికి ప్రత్యేక కృతక్ణతలు తెలియజేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి లో ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు అల్లాడి సుదర్శన్ ఆధ్వర్యంలో మహిళలు బోనాలు అలంకరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బోనాలను ఊరేగించారు. అనంతరం గ్రామదేవతలకు బోనాలను సమర్పించి మహిళలు వర్షాలు పుష్కలంగా కురవాలని మొక్కులు తీర్చుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆచన్ పల్లిలో ఘనంగా బోనాలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లిలో కాలనీ వాసులు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి డప్పు వాయిద్యాలు నడుమ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. పోచమ్మ తల్లి దేవాలయానికి వచ్చి పూజలు చేసి అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తూము పద్మావతి శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ గంజ్ కూరగాయల వర్తప్పుల సంఘం ఆధ్వర్యంలో బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గాంధీ గంజిలోని రిటైల్ కూరగాయల వర్తప్పుల సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ బోనాలకు ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముప్పగంగా రెడ్డి,విశిష్ట అతిథులుగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు బాగుండాలని,ఆనాదిగా వస్తున్న సాంప్ర దాయంలో భాగంగా ప్రతి ఏటా బోనాల పండుగ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షుడు బి. లింగం, కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి సాయిలు, రాజు, సిహెచ్ సత్యనారాయణ,కే.కృష్ణ,అశోక్,మల్లేష్,సలీం, కండ్లకోయ గంగాధర్ పాల్గొన్నారు.

## బోనాల వేడుకల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని గౌడ సంఘం,తాడ్కోల్ 2 బిహెచ్కె కాలనీ, ప్రెస్ కాలని, కోటగల్లి లోని అన్ని కులస్థుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించిన ఆషాఢ మాసం బోనాల పండుగలో పాల్గొని బోనం ఎత్తుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిదులు, అమ్మ వారి భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కబడ్డీ ఛాంపియన్లుగా సిర్నాపల్లి, టీఎస్డబ్ల్యూ ఇందల్వాయి జట్టు

### అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రేంజర్ల చందు స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంటులో బాలుర విభాగంలో ఛాంపియన్లుగా సిర్నాపల్లి, బాలికల విభాగంలో టీఎస్ డబ్ల్యూ ఇందల్వాయి జట్టు ఛాంపిందుగా నిలిచారు. రేంజర్ల చందు స్మారక అండర్ 16 కబడ్డీ బాలుర, బాలికల టోర్నమెంట్ శనివారం బజరంగ్ దళ్ యూత్ అధ్వర్యంలో జరిగింది. ఈ టోర్నమెంట్ మెండోరా జెడ్పిహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెండోరా ఎంఈఓ డి. శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా వేల్పూర్ సొసైటీ చైర్మన్ ముత్యం రెడ్డి, విశిష్ట అతిథిగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. గంగాధర్ రెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలు నగదు బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఫిజికల్ డైరెక్టర్లు గంగా రెడ్డి, రాజ్ కుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి రాజేందర్ హజారయ్యారు. ఈ టోర్నమెంట్ లో బాలుర విభాగంలో సిర్నాపల్లి జట్టు విజేతగా నిలిచి రూ. 5వేల నగదు బహుమతి, షీల్డ్ అందుకున్నారు. అదేవిధంగా ఎంజేపీ ఇందూర్ రన్నర్ అప్ గా నిలిచి రూ.2500ల నగదు బహుమతి, షీల్డ్ అందుకున్నారు. వేల్పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. అదేవిధంగా బాలికల విభాగంలో టీ ఎస్ డబ్ల్యూ ఇందల్వాయి జట్టు విజేతగా నిలిచి రూ.5వేల నగదు బహుమతితోపాటు షీల్డ్ అందుకున్నారు. జెడ్పిహెచ్ఎస్ రాంపూర్ జట్టు రూ.2500ల నగదు తో పాటు షీల్డ్



అందుకున్నారు. కేజీబీవీ బాల్కొండ జట్టు మూడో స్థానాన్ని దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి మెండోరా పిఈటి ఆర్. అన్వేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరిచారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-07-2025
5

# అవినీతి తావులేకుండా గ్రామాల అభివృద్ధి

**గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

**రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ఎలాంటి అవినీతికి చోటు లేకుండా గ్రామాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఆదివారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి పనులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించి, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తూ, అనేక మార్గాలచే ఆర్థిక స్వావలంబన పొందే విధంగా చర్యలు తీసుకుంటుందని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందించి, ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు తాము పొందిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించినట్లయితే తిరిగి రుణ సదుపాయం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు సకాలంలో అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి రాష్ట్రమంతా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. గ్రామాలలో అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి, మండల కేంద్రాలకు అనుసంధానం చేయడంతో రవాణా వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నుండి 5 నూతన బస్సు సర్వీసులను ప్రారంభించడం జరిగిందని, చెన్నూరు పట్టణంలో ఆర్టిసి బస్ డిపో కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించామన్నారు. సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నూతనంగా నిర్మించడంతో పాటు గత ఆరోగ్య కేంద్రాలలో వసతులను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. 18 నెలల కాలంలో సుమారు 500 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయడం జరిగిందని, రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు మూడు నెలల సన్న బియ్యం ఉచితంగా అందించడం జరిగిందన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో సుమారుగా 8 వేల నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి సంబరాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీ, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇటీవల దండేపల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ మహిళల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వాములను చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు చెల్లించిన బిల్లులలో స్వయం సహాయక సంఘాలకు 3 మూడు శాతం కమిషన్ అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించి, ఆర్థిక అభివృద్ధికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మహిళల కోసం నిర్మించ తలపెట్టిన మహిళా భవన్ కొరకు ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని,పనులు చేపట్టి దసరా పండుగ వరకు భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలకు ప్రైవేటు పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను చేరుతున్నారని తెలిపారు. మహిళలకు కల్పించిన అవకాశాలను మెరుగు పరుచు కుని ముందుకు సాగితే మరింత ప్రోత్సహించేందుకు ప్రభు త్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 256 స్వయం సహాయక మహిళా సంఘాలకు 25 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాల చెక్కులను అర్హులైన మహిళలకు అంది ంచారు. చెన్నూర్, కోటపల్లి, భీమారం మండలాలలో నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## బంజారా లంబాడీలు ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి /కామారెడ్డి

కామారెడ్డి జిల్లా లోని పలు మండలం లోని పలు తాండలలో బంజారా లంబాడీ సమాజం ఆదివారం రోజు తీజ్ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా, పండుగలో జరిగే ఆచారాలను సమాజ సభ్యులు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గోధుమ గింజలను నానబెట్టి, ఆకులతో తయారుచేసిన తొమ్మిది సంచులలో చల్లుతారని వారు తెలిపారు. ఈ విత్తనాలకు రోజుకు మూడు పూటలు నీరు పోసి మొలకెత్తే వరకు పెంచుతారు. విత్తనాలు నాటిన రోజు నుండి తొమ్మిది రోజుల పాటు కన్య అమ్మాయిలు ఉపవాసం ఉంటారు అని తెలిపారు. తొమ్మిదవ రోజున, ఈ మొలకలను దుర్గామాతకు సమర్పిస్తారు, మరియు ఆమె గౌరవార్థం మేక బలిదానం ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్ లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తమ పశుసంపద, సమృద్ధిగా పంటలు, కుటుంబాల శ్రేయస్సు మరియు మొత్తం గ్రామం అభివృద్ధి చెందాలని సమాజం ప్రార్థిస్తుందని వారు తెలిపారు. సమృద్ధిగా పంటలు పండటానికి సకాలంలో వర్షం కురవాలని వారు ప్రత్యేకంగా కోరుకుంటమని తెలిపారు. బంధువులను ఆహ్వానించి ప్రత్యేక భోజనాలు పెడతారు అని తెలిపారు. సాయంత్రం, అందరూ కలిసి డీజే మరియు బ్యాండ్ సంగీతానికి నృత్యం చేస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్ద నాయకులు, గ్రామస్థులు, యువకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అస్తిత్వానికి,సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బోనాల వేడుక...

**అమ్మవారి ఆశీస్సులతో సమస్త మానవాళికి ఆనందం, శాంతి, సౌభాగ్యం, ప్రసాదించాలి - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. "**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించే బోనాల పండుగను పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గంలో మూసాపేట్, కూకట్ పల్లి, బాలాజీనగర్, అల్లాపూర్, బాలానగర్, ఫతేనగర్, బేగంపేట్ పలు డివిజన్ లలో శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లి, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఆలయాలను భక్తి శ్రద్దలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆషాడ, శ్రావణ మాసాల్లో బోనాలు పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. ప్రజాప్రభుత్వం బోనాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని, దేవాలయాలకు ఆర్థిక సహాయం కూడా చేసి బోనాలను అత్యంత ఆనందమయంగా నిర్వహించుకునేందుకు సహకరిస్తుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా అమ్మవారి దీవెనలతో సుఖశాంతులతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు,ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, రాజు ముదిరాజ్, కంచి మహేందర్, పులిగోళ్ళ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మొయినుద్దీన్, గంధం చంద్రశేఖర్, నరసింహ యాదవ్, పులి శివకుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, బండారి నవీన్ గౌడ్, అరుణ్ గౌడ్, నరేష్, సప్పిడి భాస్కర్, ఆకుల నరేందర్, మధు మోహన్, రాజా మల్లయ్య, శేఖర్ గజానంద్, కనకయ్య, సుంకన్న, అనిల్ యాదవ్ బత్తుల, రాము గౌడ్, కుమార్ యాదవ్, భరత్ వంశీ, కలికోట శంకర్, మహేష్, బాలరాజ్, భరత్, మహిళా అధ్యక్షురాళ్లు రాధ, కృష్ణవేణి, సాయి భారతి, రవి ముదిరాజ్, పర్వేజ్, రాకేష్, అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలు ఆలయకమిటీ సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు...



## బస్సు సౌకర్యం కల్పించండి




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలం ఇస్సన్నపల్లి గ్రామానికి గత ఐదు సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక పోవడం వల్ల ఉపాధి అవసరాల నిమిత్తం భిక్కనూరు, కామారెడ్డి, రామాయంపేట వెళ్లాల్సిన వస్తే ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉందని,దీనివల్ల కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రెవెన్యూ కార్యాలయానికి,వెళ్లాలంటే ఎంపీడీవో ఆఫీస్ కు, పోలీస్ స్టేషన్, ఐకెపి వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,గుడిసె చిన్న యాదగిరి ఆధ్వర్యంలో గ్రామస్తులు.ఈ విషయాన్ని కామారెడ్డి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని,ఈ విషయమై తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు ఎడల బస్సు డిపో ముట్టడిస్తామని హెచ్చరించారు.

## గాంధారిలో బంజారా లంబాడీల ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని పలు తాండలలో బంజారా లంబాడీ సమాజం ఆదివారం రోజు తీజ్ పండుగను అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా, పండుగలో జరిగే ఆచారాలను సమాజ సభ్యులు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గోధుమ గింజలను నానబెట్టి, ఆకులతో తయారుచేసిన తొమ్మిది గిన్నెలలో చల్లుతారని వారు తెలిపారు. ఈ విత్తనాలకు రోజుకు మూడు పూటలు నీరు పోసి మొలకెత్తే వరకు పెంచుతారు. విత్తనాలు నాటిన రోజు నుండి తొమ్మిది రోజుల పాటు కన్య అమ్మాయిలు ఉపవాసం ఉంటారు అని తెలిపారు. తొమ్మిదవ రోజున, ఈ మొలకలను దుర్గామాతకు సమర్పిస్తారు, మరియు ఆమె గౌరవార్థం మేక బలిదానం ఇవ్వడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్ లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తమ పశుసంపద, సమృద్ధిగా పంటలు, కుటుంబాల శ్రేయస్సు మరియు మొత్తం గ్రామం అభివృద్ధి చెందాలని సమాజం ప్రార్థిస్తుందని వారు తెలిపారు. సమృద్ధిగా పంటలు పండటానికి సకాలంలో వర్షం కురవాలని వారు ప్రత్యేకంగా కోరుకుంటమని తెలిపారు. బంధువులను ఆహ్వానించి ప్రత్యేక భోజనాలు పెడతారు అని తెలిపారు. సాయంత్రం, అందరూ కలిసి డీజే మరియు బ్యాండ్ సంగీతానికి నృత్యం చేస్తారని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్ద నాయకులు, గ్రామస్థులు, యువకులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాలు..

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేలు**

**మాధవరం కృష్ణారావు, జి మధుసూదన్ రెడ్డి**

**తరలివచ్చిన భక్తజనం వేలాదిమందికి అన్నదానం..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని జేఎన్టీయూ రోడ్ లో గల శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో బోనాల పండగ ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు సత్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల పండుగలో ముత్తయిదువలు పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, కె.పి.హెచ్.బి. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు లతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు గంధం యేసు రాజు, శ్యామల రాజు, అరవింద్ రెడ్డి, రాజు, పిడికిటి గోపాల్ చౌదరి, శివ చౌదరి, కాపు సంఘం అధ్యక్షులు భరత్ కుమార్ లు శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందికి అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత విభావరి అందరినీ ఆకట్టుకుంది. శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు, కార్యదర్శి వూచా రాంబాబు (బుట్టో), కోశాధికారి నూతి రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులు సీతారాం రెడ్డి, సంయుక్త కార్యదర్శి, రాయుడు, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, రాంబాబు, బద్రుడు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

## గాంధారిలో లంబాడి గిరిజన గర్జన సభకు పిలుపు

**లంబాడి హక్కుల పోరాట సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షులు**

**ధరావత్ మోతిలాల్ పిలుపు..**



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

ఈ నెల 27న గాంధారిలో జరగనున్న గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ మోతిలాల్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్న అంశాలు గోర్ ధర్మ సమాజ్ పరిరక్షణ.రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో గోర్ బోలి భాషను చేర్చాలని డిమాండ్.పోడు భూములు, అసైన్డ్ ల్యాండ్ సమస్యల పరిష్కారం.గిరిజనులకు అందే సబ్సిడీలపై చర్చ.ఈ అంశాలపై గాంధారిలో భారీ గిరిజన గర్జన సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కేంద్రంలోని లంబాడి ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బద్రి నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్, గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, టౌన్ అధ్యక్షులు మోహన్ నాయక్, విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, కామారెడ్డి రూరల్ అధ్యక్షులు గోపి నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వలిమా రిసెప్షన్ లో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం బి గార్డెన్ లో ఆదివారం నాడు జరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఖాలేద్ కుమారుడు మొహమ్మద్ షోయబ్ వలిమా రిసెప్షన్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఆయన వెంట కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు, ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-07-2025
6

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల ఉత్సవాలు...

## ప్రత్యేక పూజలో పాల్గొన్న బండి రమేష్, జీవిఆర్, తూమువేణు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణలో తొలి పండుగ పెద్ద పండుగ బోనాలు ఆదివారం అమ్మవారి ఆలయాలన్నీ బోనాల ఉత్సవాలతో భక్తులతో కిటకిటలాడాయి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు తో కలిసి బోరబండ బస్టాండ్ లోని అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని కోరుకున్నట్లు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా మూసాపేట కూకట్ పల్లి , కెపిహెచ్ బి , కాలనీ ప్రగతి నగర్ యాదవ బస్తి ముస్కిపేట్ బాలానగర్ ప్రాంతాల్లోని అన్ని అమ్మవారి ఆలయాలను అయన స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు. జేఎన్ టి యూ రోడ్ లోని లూలు మాల్ దగ్గరలో ఉన్న పోచమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం



నిర్వహించారు. బోనాల సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో పూలమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేశారు...

# పస్తాల ఊర్లోకి వెళ్లే రోడ్డు వెంటనే పూర్తి చేయాలి

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

## రోడ్డు వేయకపోతే వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికలను బహిష్కరిస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

నాగారం మండలం పస్తాల గ్రామానికి వచ్చే రోడ్డు విషయంలో సీఎం గారు, జిల్లా కలెక్టర్ గారు, రోడ్ల,భవనాల శాఖా మాత్యులు, స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి తక్షణమే రోడ్డు వేయకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని యువకులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. డా బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి దరఖాస్తు ఇచ్చి, గ్రామ ప్రధాన సమస్య అయిన రోడ్డు గురించి పెద్దలకు వినతి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజుల అశోక్, అనిల్, శ్రీకాంత్, వినయ్, సంతు, వికాస్, జాన్, సతీష్, మధు, కృష్ణ, మధు, చరణ్, మనోహర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.నాగారం మండలం పస్తాల గ్రామానికి వచ్చే రోడ్డు విషయంలో సీఎం గారు, జిల్లా కలెక్టర్ గారు, రోడ్ల,భవనాల శాఖా మాత్యులు, స్థానిక ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి తక్షణమే రోడ్డు వేయకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని యువకులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది. డా బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి దరఖాస్తు ఇచ్చి, గ్రామ ప్రధాన సమస్య అయిన రోడ్డు గురించి పెద్దలకు వినతి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాజుల అశోక్, అనిల్, శ్రీకాంత్, వినయ్, సంతు, వికాస్,



జాన్, సతీష్, మధు, కృష్ణ, మధు, చరణ్, మనోహర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ ప్రతినిధుల బృందం జర్మనీ పర్యటన..

## జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించిన ప్రతినిధి బృందం..




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి విద్యా భాగస్వామ్యాలను బలపరిచే లక్ష్యంతో, జర్మనీలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలను ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ పర్యటనలో వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాలెడ్జ్ ఫౌండేషను రాయుట్లింగెన్ యూనివర్సిటీ ఆఫ్ కాసెల్ తో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. డబుల్ డిగ్రీ మాస్టర్స్ ప్రోగ్రామ్, విద్యార్థుల మార్పిడి, సంయుక్త పరిశోధన తదితర అంశాలపై సహకారానికి అంగీకారం కుదిరింది. కాసెల్ విశ్వవిద్యాలయంతో కూడిన ఒప్పందంపై ప్రొఫెసర్ డాక్టర్ డిర్క్ డాల్హౌస్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆఖెన్, స్టైన్‌బీస్, రాయుట్లింగెన్ తదితర విశ్వవిద్యాలయాల ప్రముఖ శాస్త్రవేత్తలతో అకడమిక్ చర్చలు జరిపారు. పరిశ్రమవిద్య అనుసంధానాన్ని ఊహించేట్టుగా మెర్సిడెస్ బెంజ్ పరిశ్రమను కూడా వారు సందర్శించారు. విజ్ఞాన పరస్పరం, అధ్యాపక శిక్షణ, పాఠ్య ప్రణాళికల్లో నూతనత అనే అంశాలపై చర్చించారు.ప్రస్తుత అంతర్జాతీయ కార్యక్రమాలు:రాయుట్లింగెన్ విశ్వవిద్యాలయం తో ఇంటగ్రేటెడ్ ఇంటర్నేషనల్ బీటెక్ %ఽ% ఎంఐటెక్ జేఎన్టీయూహెచ్ విశ్వవ్యాప్తంగా విద్యార్థులకు నైపుణ్యాలు, పరిశోధన అవగాహన అందించేందుకు జె ఎన్ టి యూ కృషి చెస్తుంది..

# బోనాల ఉత్సవాలలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు..

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండి సుఖసంతోషాలతో ఉండాలి..రోజాదేవి రంగారావు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదిన సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలోని శ్రీ అమ్మవారి ఆలయాలలో జరిగిన బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, జగదీష్ గౌడ్, రవీందర్, నరహరి, ప్రవీణ్, బాబురావు, మధు, బాబు, మాధవి రెడ్డి, కాలనీలా వెల్ఫేర్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు...

# పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం కోకల్ దాస్ తండా మాజీ సర్పంచ్ బర్యా నాయక్ గతకొన్నిరోజులనుంచిఅనారోగ్యంతోబాధపడుతున్నారు. వారి ఇంటికి వెళ్లి బర్యా నాయక్ని నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోచారం భాస్కర్ రెడ్డి.బాన్సువాడ మండలం హన్మాజీపేట మాజీ ఉప సర్పంచ్ రంగరి సాయిరాం తల్లి నరసవ్వ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు.ఈరోజువారిఇంటికివెళ్లిపరామర్శించి కుటుంబ సభ్యులనుఓదార్చిమనోధైర్యంచెప్పారు.హాన్మాజీపేట్ మాజీ సర్పంచ్ బాలయ్య గత వారం రోజుల క్రితంకంటిఆపరేషన్ చేసుకున్నారు ఈరోజువారిఇంటికి వెళ్లి బాలయ్యనిపరామర్శించారు.బాన్సువాడ మండలంసంగోజిపేట్ గ్రామస్థులు నాగభూషణం తల్లి పెంటవ్వ కొన్ని రోజుల క్రితం మృతిచెందారు, ఈరోజు నాగభూషణంఇ ంటికివెళ్లి వారినిపరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఆయన వెంట బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు ,తదితరులు, ఉన్నారు.

# టిడబ్ల్యూజే ఎఫ్ ప్రెస్ నూతన అధ్యక్షునిగా పోతరాజు వెంకన్న

## జర్నలిస్టుల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తా

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో టీ డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టుల సంఘం నూతన అధ్యక్షునిగా పోతరాజు వెంకన్నను ఏక గ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పైన వారి అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. జర్నలిస్టుల సంఘం నిబంధనల ప్రకారం అందరిని కలుపుకొని ఏ లాంటి విభేదాలు లేకుండా ప్రెస్ కమిటీ సభ్యులందరికీ కట్టుబడి ఉంట్టానని తెలియజేశారు. ఇట్టి కమిటీకి ప్రధాన కార్యదర్శిగా వంగాల వెంకన్న, ఉపాధ్యక్షులుగా పెండం శశిధర్, షేక్ జానీ, అక్కిన పల్లి రాములు, కోశాధికారిగా పల్లా సత్యనారాయణ, సహాయ



కార్యదర్శిగా గుండ గాని క్రాంతి, కార్యవర్గ సభ్యులు గుండగాని జమున, దీటి యాకయ్య, ఎలగందుల అశోక్, అబ్బ గాని వేణు, వీరందరినీ కమిటీ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.

# చిత్తారమ్మ తల్లి బోనాల ఉత్సవాలు..

## ప్రత్యేక పూజలు చేసిన జర్నలిస్ట్ లు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆశాఢ మాసాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ చిత్తరమ్మ గుడి, బగ్ అమీర్ నల్ల పోచమ్మ ఆలయంలో, ఆల్విన్ కాలనీ సాయి నగర్ లోని ఎర్ర పోచమ్మ ఆలయంలో, జలకన్య సర్కిల్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, కూకట్ పల్లి చిత్తారమ్మ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్న తెల్ల సదాలక్ష్మీ హరికృష్ణ దంపతులు వారితో పాటు కిషోర్ దంపతులు, కూకట్ పల్లి విలేకరులు ఆంధ్రప్రభ ఇన్చార్జి దాసరి రాహుల్ ప్రదీప్, టీ న్యూస్ రంజిత్, టెన్ టీవీ హరి, మనం పేపర్ మహేష్, బిగ్ టివి మణికంఠ, సత్య, అల్లం మహేష్, అర్జున్, హెచ్ఎంటీవీ మారుతి, సిటీ కేబుల్ అనిల్, వెంకట్ దంపతులు పాల్గొని అమ్మవారి కృపా కటాక్షకాలకు పాత్రులైనారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు.

# అపూర్వ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో వీరభద్ర ఫంక్షన్ హా లోపూర్వ విద్యార్థులు 1990-91 బ్యాచ్ చెందిన విద్యార్థులు ఒకే వేదికపై35 సంవత్సరాల తర్వాత కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోపదవ తరగతి చదివినవిద్యార్థులు జ్ఞాపకాలను గుర్తించారు. అనంతరం స్కూల్లో విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, నందీశ్వర్ శర్మ, రవీందర్ గౌడ్, సంజీవరెడ్డి, జ్యోతి రాజ్, ఉపాధ్యాయులను సన్మానం చేశారు. విద్యార్థులు వారు ఉంటున్న హెూదాలను వేదిక ద్వారా పరిచయం చేసుకున్నారు.



# ఆషాడ బోనాల పండుగ మహొత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్ లొగల అమ్మవారుల దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ బోనాల పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలొ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు , బండ్రెడ్డి గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేత...

## ఓబిసి సెల్ మండల అధ్యక్షులు రుద్ర రామచంద్రు

టైమ్స్ అఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి మండలం గానబండలో సీఎం రిలీఫ్ ఫండ్ రూ, 60,000 చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారము తుంగతుర్తి మండల ఓ బి సి సెల్ అధ్యక్షులు రుద్ర రామచంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గానుగ బండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోర జలంధర్, మాజీ సర్పంచ్ జక్కుల లింగయ్య, మాజీ సర్పంచ్ చిటుకుల పద్మ, మాజీ వార్డ్ మెంబర్ తెలంగాణ మాదిగ దండోరా జిల్లా నాయకులు పోలపాక రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గుండ గాని సుగుణమ్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల సంతోష్, డీలర్ ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
21-07-2025


# వర్ధన్నపేట ముదిరాజ్ మండల అధ్యక్షులుగా పిట్టల భాస్కర్ ఏకగ్రీవం

- రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల సత్తాచాటాలి
- జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి, చొప్పరి సోమయ్య
- ముదిరాజులు పార్టీల గెలుపులను శాసించే స్థాయిని కలిగి ఉన్నారు
- వర్ధన్నపేట మండల అధ్యక్షులు పిట్టల భాస్కర్



వర్ధన్నపేట,జూలై20,టైమ్స్ ఆఫ్ వార్త:

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులుగా పిట్టల భాస్కర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి ముదిరాజ్, జిల్లా మత్స్యశాఖ సహకార చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ లు ఐకమత్యంతో ఉ ండి, రాబోవు ఎన్నికల్లో పార్టీలు పెట్టే ప్రలోభాలకు లొంగ కుండా ముదిరాజ్ లు ఒక్కటిగా చేరి, వివిధ పదవులలో పోటీచేసి, మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని మనజాతి సత్తాను చాటాలన్నారు. మండల నూతన అధ్యక్షులు పిట్టల భాస్కర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ముదిరాజులు ఐక్యతతో ఉంటూ, రాబోవు ఎన్నికలలో ముదిరాజ్ లు పోటీ చేసి ఎక్కువ స్థానాలను గెలుచుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ముదిరాజ్ లు పార్టీల గెలుపులను శాసించే స్థాయిని కలిగి ఉన్నారని, మన జాతి సత్తాను చూపించే అవకాశం మనకు ఎన్నికల సమయంలో వస్తుంది కాబట్టి అందరం ఐకమత్యంతో ముదిరాజ్ ల కులబంధువుల అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. తనపై నమ్మకం ఉ ంచి ఈ అవకాశం కల్పించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర, జిల్లా నాయకులకు, ముదిరాజ్ మండల కుల బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్నారై రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్, ముదిరాజ్ జిల్లా యూత్ అధ్యక్షుడు పోలు అమర్చందర్ ముదిరాజ్, జిల్లా ఉ పాధ్యక్షులు సంగినేని భీమ్ రాజ్ ముదిరాజ్ లు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా చట్టసభల్లో మన నాయకులు ముదిరాజుల రిజర్వేషన్ బీసీడీ నుండి బీసీఏ కు మార్పు చేయాలని పోరాటాలు చేసినా, మన సంఖ్యాబలం లేక, ఆ రిజర్వేషన్ ఫలాలు మనకు అందని ద్రాక్షలానే మిగిలి పోయింది. అందుకు మనం ఐక్యతతో ఉండి, రాబోయే ఎన్నికలలో మన కులం అభ్యర్థులను ఎక్కువ స్థానాలలో గెలి పించుకోవాలని పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల నూతన కమిటిలో ఉపాధ్యక్షులుగా నారెల్లి సుధాకర్ ముదిరాజ్, నూనె



యాదయ్య ముదిరాజ్, చెలుకలపెల్లి అనిల్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పొన్నం స్వామి ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా భూమ శ్రీను ముదిరాజ్, నూనె ఎల్లయ్య ముది రాజ్, ప్రచార కార్యదర్శిగా అల్లా చిన్న కొమురయ్య ముది రాజ్, కోశాధికారిగా ఇట్టబోయిన సోమయ్య ముదిరాజ్, కార్యవర్గ సభ్యులుగా చొప్పరి కొమురయ్య ముదిరాజ్, నీరటి ఎల్లయ్య ముదిరాజ్, సుంకరి భిక్షపతి ముదిరాజ్ లను నూతన కమిటి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్ర మంలో మండలంలోని వివిధ గ్రామాల మత్స్యశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కులపెద్దలు, కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లిపై విమర్శలు మానుకోవాలి

**సాగునీరుపై అవగాహన లేని ఎమ్మెల్యే...**

**మండలానికి దేవాదుల, ఎస్సారెస్పీ సాగు నీటిని తీసుకురాలేని ఎమ్మెల్యే విమర్శలు చేయడం సిగ్గుచేటు**

**బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, గోధుమల మధుసూదన్**

వర్ధన్నపేట,జూలై20,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై విమర్శలు చేయడం మానుకోవాలని, సాగు నీరుపై అవగాహన లేని ఎమ్మెల్యే, మండలానికి దేవాదుల, ఎస్సారెస్పీ సాగు నీటిని తీసుకురాలేని ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, గోధుమల మధుసూదన్ లు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు పై పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మధుసూదన్ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 20 నెలలు కావస్తున్నా, ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే నాగరాజు కనీసం దేవాదుల నుండి వర్ధన్నపేట మండల ములో ఏ ఒక్క చెరువుకు గాని, ఏ ఒక్క కుంటకు గాని సాగు నీరును తీసుకురాలేకపో యారని ఎద్దేవా చేశారు. వర్ధన్నపేట మండలంలోనీ చెక్ డ్యాం తెగిపోతే, ఎమ్మెల్యే ఎలాంటి శాశ్వత మరమ్మత్తులు చేయలేకపోయారని గుర్తు చేశారు. ప్రస్తుతం మండలములో ఎస్సార్ ఎస్పీ కాలువల ద్వారా సాగు నీరు రాకా, కనీసం 2% నాట్లు కూడా రైతులు మండలంలో వేయలేదని అన్నారు. సాగు నీరు మీద కనీస అవగాహన లేని మీరు చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని, మాజీ మంత్రి దయాకర్ రావు ని విమర్శించడం సిగ్గుచేటు, మీకు తగదని తీవ్ర విమర్శలు చేశారు. గతంలో దయాకర్ రావు ఎస్సారెస్పీ సాగునీరు వర్ధన్నపేట మండలం మీదిగా పోయేటట్లు కాలువల ఏర్పాటుకు కృషి చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు కట్టి ఎస్సారెస్పీలో నీరు రాకుండా చేయడం వలన దానిని అడ్డుకొని, రైతుల కోసం మహారాష్ట్రలో జైలు పాలైన చరిత్ర దయాకర్ రావు దని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎండ కాలంలో సైతం ప్రతి చెరువును, కుంటను నీటితో నింపిన చరిత్ర దయాకర్ రావు దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ వైస్ ఎంపీపీ చొప్పరి సోమయ్య సోమలక్ష్మి, మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య, పెంచలా కుమారస్వామి, మాజీ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వసంత నాయక్, ఇల్లంద గ్రామ అధ్యక్షులు అంబటి ఎల్లస్వామి, పట్టణ ఎస్సీ సెల్ అయిత ఎల్లయ్య, పట్టణ యూత్ నాయకులు తిరుపతి సురేష్, లేబర్తి గ్రామ ఇన్చార్జి కంజర్ల రవి, మైనారిటీ జిల్లా నాయకులు ఎండీ రహీం, పిట్టల రాజు, డివిజన్ అధ్యక్షులు భూక్య రామన్న, పిఎసిఎస్ డైరెక్టర్ భూక్య రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

(మొదటి పేజీ తరువాయి)..



ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, పిషరీస్ చైర్మెన్ మెట్టు సాయికుమార్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు ఉన్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భాగ్యలక్ష్మి అమ్మవారిని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు శక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలని భాగ్యలక్ష్మి అమ్మవారిని కోరుకున్నాననీ, ప్రమాదాలు జరగకుండా అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం, గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో మంచి వర్షాలు, పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.

# తమిళనాడు తీర్థ యాత్రకు ఆర్టీసీ టూర్ ప్యాకేజ్

టైమ్స్ ఆఫ్ వార్త -బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోఆర్టీసీ అధికారులు ప్రముఖ ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడుపుతోంది. బాన్సువాడ, ఆర్మూర్ డిపోలను గత కొన్ని నెలలుగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, తమిళనాడులోని పలు ప్రముఖ దైవ క్షేత్రాలను స్పెషల్ సర్వీసులు నడపనున్నట్లు పేర్కొన్నారు.

**27న బాన్సువాడ నుంచి..**

తమిళనాడులోని ప్రముఖ ఆలయాల తీర్థ యాత్రకు ఈనెల 27న బాన్సువాడ నుంచి ఆర్టీసీ టూర్ ప్యాకేజీ కింద ప్రత్యేక బస్సు నడపనున్నట్లు డీఎం సరితాదేవి తెలిపారు. 27న మధ్యాహ్నం మూడు గంటలకు బాన్సువాడ నుంచిబస్సుబయలుదేరుతుందని పేర్కొన్నారు. కాణిపాకం అరుణాచలం గిరి ప్రదర్శన, అనంతరం గోల్డెన్ టెంపుల్ దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 30న రాత్రి 12 గంటల వరకు బాన్సువాడకు తిరిగి చేరుకుంటుందన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ. 5100, పిల్లలకు రూ. 2600 ఉందని, బుకింగ్ కోసం కలవరాల గోపి కృష్ణ గౌడ్ 9063408477 ఫోన్ నంబరును సంప్రదించాలని ఆమె కోరారు.

# బాన్సువాడ ఎస్ఆర్ఎన్ కె డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ తెలిపారు. తెలుగు/ఇంగ్లిష్ మీడియంలలో బోటనీ, కామర్స్, క్రాప్ ప్రొడక్షన్, ఎకనామిక్స్, హిస్టరీ, గణితం, పొలిటికల్ సైన్స్, తెలుగు, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు, కంప్యూటర్ అప్లికేషన్లో రెండు పోస్టులచొప్పునఖాళీలుఉన్నాయని పేర్కొన్నారు.ఉర్దూమీడియంలో బోటనీ, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఉర్దూ, జువాలజీ సబ్జెక్టులలో ఒక్కో పోస్టు ఖాళీలు ఉన్నాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 23 సాయంత్రం నాలుగు గంటల్లోగా దరఖాస్తులను కళాశాలలో అందజేయాలని సూచించారు. 24న ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. సెట్/ నెట్/ పీహెచ్డీ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉ ంటుందని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# బాన్సువాడలో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుట్టినరోజు వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరలి స్వామి జయంతి పుట్టినరోజుకృత్తిక నక్షత్రం సందర్భంగా వారికి బాన్సు వాడ అయ్యప్పస్వామి ఆలయం లో ఆదివారం నాడు శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకము, పాలాభిషేకము, అష్టోత్తరము, నూతన వస్త్రధారణ, మంగళహారతి మహోత్సవం నిర్వహించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులైన పురుషోత్తం శర్మ ,రుద్రంగి మురళి గుప్తా లో ప్రత్యేక శ్రద్ధ కనబరచి , అంగ రంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# బాన్సువాడలో ఆదర్శ కాలనీ బాల గణేష్ మండలి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

**బోనాల వీధి భోజనం...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మండలంలో ఆదర్శ కాలనీ బాల గణేష్ మండలి చిట్టి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నాడు జరుపుకుంటూ వనభోజనాలు ఘనంగా నిర్వహించారు . 60 మంది చిట్టి సభ్యులకు ప్రతి ఒక్కరికి సన్మానిస్తూ గిఫ్ట్ ద్వారా తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఆదర్శ కాలనీ భక్తమండలి కొండలరావు పటేల్, శ్రీనివాస్ ,శివకుమార్ , శ్రీరామ్ విట్టల్, చందు, రామూసేట్ ,బాల గణేష్ మండలి సభ్యుడు పాల్గొని విజయవంతం చేశారు.

# బిచ్కుంద మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా గుద్దేటి హనుమాన్లు ఎంపిక..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల పద్మశాలి సంఘం అధ్యక్షులుగా గుద్దేటి హన్మాండ్లు (మాజీ సర్పంచ్) ని, కార్యదర్శిగా షేర్ల బాలరాజ్ నీ, కోశాధికారిగ ఉప్పలంచవార్ అనిల్ ని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. సభాధ్యక్షులుగా బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ రాజు , ముఖ్యఅతిథిగా జంగం గంగాధర్ బాన్సువాడ మాజీ మున్సి పల్చైర్మన్ పాల్గొని మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సార్ , మలగం పరమేష్, ఎల్కోటి వెంకటేశం రాజు, దండి సాయి, కృష్ణ శివ, శేర్ల లక్ష్మణ్ ,అల్లి సాయిలు, జగదీష్ ,బాలకృష్ణ, అందే భూమయ్య ,సుంకి లక్ష్మణ్, మండల పద్మశాలి కుల బాంధవులు అందరూ పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు పట్టించుకోరా..?

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



భిక్కనూరు మండలం తిప్పాపూర్ లో వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి ఆరు రోజులు గడిచిన, విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ప్రస్తుతం నాట్లు వేసే సమయం కాబట్టి బోరు బావుల నీరే ప్రధాన వనరుగా ఉండటం వల్ల రైతులు ఆందో ళన చెందుతున్నారు. వీలైనంత త్వరగా విద్యుత్ అధి కారులు స్పందించి ఎస్ఎస్39 ట్రాన్స్ఫార్మర్ మరమ్మ త్తులు చేయాలని, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# బాన్సువాడ ఏరియా ఆసుపత్రి ఎదుట మృతుడి బంధువుల ధర్నా...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో పచ్చకామెర్లతో బాబు (27 )అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు .ఇబ్రహీం పేట్ గ్రామానికి చెందిన మృతుడు డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందారని కుటుంబ సభ్యుల ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. మృతుడు నిజాంబాద్ ఒక హెూటల్లో పనిచేస్తున్నట్లు, నిన్ననే ఇంటికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సకాలంలో సరైన చికిత్స చేయలేరని ఆరోపిస్తూ ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో పని చేసిన జెసిబికి డబ్బులు ఇప్పించండి

**డిపిఓ కి వినతి పత్రం అందించిన జెసిబి యజమాని సతీష్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన భూర సతీష్ కి చెందిన జేసిబిని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య పనులకు పంచాయతి కార్యాదర్శి నాయుడు వెంపటరమణ 80గంటలు పని చేయించుకొనీ వాటికి సంబంధించిన డబ్బులు ఇవ్వకుండా సుమారుగా పది నెలలుగా తనని ఇబ్బంది పెడుతుందని డిపిఓ ఆశలతకి జెసిబి యజమాని సతీష్ ఫిర్యాదు చేశారు, తన జెసిబికి కిరాయి చెల్లించినట్లు చెక్కులు చేయించుకొని తన సొంతానికి వాడుకున్నట్లు కొంతమంది ద్వారా సమాచారం తెలుసుకోవడం జరిగిందని సతీష్ డిపిఓ కి తెలిపారు, తనకు చెల్లించాల్సిన కిరాయి చెల్లించకపోవడంతో మూడు నెలలుగా జెసిబి కిస్తీలు కట్టకపోవడంతో ఫైనాన్స్ కంపెనీ నుంచి తనకు వేధింపులు తాళలేక పోతున్నట్లు వాపోయారు, ఇట్టి విషయాలపై విచారణ చేపట్టి నాకు రావలసిన కిరాయి డబ్బులు ఇప్పించగలరని సతీష్ డిపిఓ ని ప్రాదేయపడ్డారు.